Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




http://Epepar.telanganaveena.com | మంగళవారం మే 27 2025 | సంపుటి:2 | సంచి 238 | హైదరాబాద్ | పేజీలు:8 | రూ.3/-





## భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

- మనకు హాని కలిగించే చర్యలతోనే సరి
- భారత విభజన తరవాత పాక్ సాధించింది ఇదే
- పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి
- గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు

**తెలంగాణవీణ, గాంధీనగర్,**
భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో

-మిగతా 2 లో



## దేశంలో వెయ్యి దాటిన కరోనా కేసులు..

- ఢిల్లీ లో యాక్టివ్ కేసుల సంఖ్య 104
- గడిచిన వారం రోజుల్లోనే 750 మందికి కొత్తగా కరోనా
- కేసులపరంగా కేరళ మొదటి స్థానంలో ఉండగా.. తర్వాత మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్,

**తెలంగాణవీణ,న్యూఢిల్లీ,**
దేశంలో కరోనా వైరస్ మళ్లీ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ లో యాక్టివ్ కేసుల సంఖ్య 104కు చేరింది. అక్కడ గడిచిన వారం రోజుల్లోనే ఏకంగా 99 మంది కరోనా

-మిగతా 2 లో


## త్వరలోనే పీసీసీ కార్యవర్గ కూర్పు

- మంత్రివర్గ విస్తరణకు కూడా రాహుల్ ఓకే
- పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వెల్లడి



**తెలంగాణవీణ,న్యూఢిల్లీ,**
ఒకటెండు రోజుల్లో పీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో భేటీ- అయ్యారు.

-మిగతా 2 లో



## తెలంగాణలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు

- అంచనా వేసిన సమయానికి కంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు
- ఈ ఏడాది భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా

**హైదరాబాద్**
తెలంగాణ ప్రజలకు వాతావరణశాఖ తీపికబురు చెప్పింది. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయని వెల్లడించింది. అంచనా వేసిన సమయానికి కంటే ముందుగానే నైరుతి రుతుపవనాలు వచ్చాయని తెలిపింది. ఏపీలోని నెల్లూరు కావాలి, తెలంగాణలోని మహబూబ్‌నగర్ వరకు విస్తరించాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. ప్రస్తుతం రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయని.. మరో రెండురోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరిస్తాయని వాతావరణశాఖ తెలిపింది.సాధారణంగా జూన్ రెండోవారంలో తెలంగాణలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయి. కానీ, ఈ చాలాముందస్తుగానే ప్రవేశించాయి. తెలంగాణలో ఈ ఏడాది భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేసింది. గతవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రాబోయే ఐదురోజులు రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వాతావరణకేంద్రం హెచ్చరించింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్, ఎల్లో జారీ చేసింది.

## ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మనదే విజయం

### ఎవరిని నిలబెట్టినా భారీ మెజార్టీతో గెలుస్తాం



- దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీని పాలమూరు ప్రజలు నమ్మి బొక్కబోర్ల పడ్డారు
- గద్వాల నుంచి పలువురు బీఆర్ఎస్‌లో చేరిక
- కండువా కప్పి ఆహ్వానించిన కేటీఆర్

**తెలంగాణవీణ, హైదరాబాద్**
తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మళ్లీ గులాబీ జెండా ఎగరవేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ధీమా వ్యక్తం చేశారు. 200 జెట్‌స్పీడ్‌తో తాము గెలవడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. గద్వాలకు చెందిన పలువురు బిఆర్ఎస్‌లో చేరగా వారికి కెటిఆర్ స్వగతం పలికారు. ఈసందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. రుణమాఫీ పూర్తిగా అమలు చేయకుండా

-మిగతా 2 లో



## 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానం


- వీలైనంత త్వరగా ఆధార్ -ఈ సంతకం అమలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

**తెలంగాణవీణ,హైదరాబాద్,**
అవినీతిరహితంగా,పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువస్తున్న నేపథ్యంలో ఆధార్ -ఈ సంతకం కూడా వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఆధార్-ఈ

-మిగతా 2 లో

## ముగిసిన సరస్వతీ నది పుష్కరాలు

- కాళేశ్వరంలో చివరి రోజు మూడున్నర లక్షలమంది స్నానాలు
- సంగమంకు నవరత్న మాల హారతి



**తెలంగాణవీణ,కాళేశ్వరం**
జయశంకర్-భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం దేవస్థానానికి ఆనుకొని ఉన్న త్రివేణి సంగమంలోని సరస్వతీ నదిలో 12 రోజుల పాటు పుష్కరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. తెలంగాణతోపాటు పలు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది సందర్శకులు కాళేశ్వరానికి చేరుకొని సరస్వతి నదికి, సంగమం పుష్కర ఘాట్‌కు వెళ్లి పుణ్యస్నానాలు ఆచరించారు.

-మిగతా 2 లో

## విద్యుత్ సమస్య రాకుండా చేస్తాం

### దెయ్యాలకు నాయకత్వం వహించే కేసీఆర్ దేవుడు ఎలా అవుతారు ?

- తన దగ్గరకు ఎవరూ రావడం లేదని దుఃఖపడుతున్నారు
- పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగులకు రూ.పది వేల కోట్ల బకాయిలు
- కాంగ్రెస్ హయాంలోనే రూ.ఎనిమిది వేల కోట్ల బకాయిలు క్లియర్ : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- 2029 నాటికి 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి

**తెలంగాణవీణ, మహబూబ్‌నగర్‌ప్రతినిధి/బల్మూరు**
భావితరాలకు విద్యుత్ సమస్య రాకుండా 2029నాటికి 20 వేల మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. దెయ్యాలకు నాయకత్వం వహించిన కేసీఆర్ దేవుడు ఎలా అవుతారు? దెయ్యాలను రాష్ట్ర పొలిమేరల నుంచి తరిమికొట్టాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు.

-మిగతా 2 లో



# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

(మొదటి పేజి తరువాయి)

ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ.24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశిరచుకొని ముందుకెళ్తోందని చెప్పారు. 2014లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు- రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్-అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్-దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు-, 'మేక్ ఇన్ ఇండియా' కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు- చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్-అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోడీతో పోటీ- పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోడీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోడీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించింది అని మోడీ అన్నారు.అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడించారు. వేదికవద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీపై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

# ఉప ఎన్నికలు వస్తే గద్వాల్‌లో మనదే విజయం

(మొదటి పేజి తరువాయి)

రేవంత్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని విమర్శలు చేశారు. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయ హస్తమని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తర్వాత పదేళ్ల తమ హయాంలో రాష్ట్రానికి బలమైన పునాది వేశామని ఉద్ఘాటించారు. దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీని పాలమూరు ప్రజలు నమ్మి బొక్కబోర్ల పడ్డారని చెప్పారు. ఇంకా ఎన్ని రోజులు చూడాలి కాంగ్రెస్ దరిద్రాన్ని అని రాష్ట్ర ప్రజలు బాధపడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. పదిమంది నేతలు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లారని.. వారికి కర్రు కాల్చివాత పెట్టాలని హెచ్చరించారు మాజీ మంత్రి కేటీఆర్. మనతోనే ఉండి మనకే వెన్నుపోటు- పొడిచి వెళ్లిపోయారని మండిపడ్డారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. నాడు నీళ్లు, నిధులు , నియామకాల కోసం ఉద్యమం చేశామని గుర్తుచేశారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిందలు, దందాలు, చందాలు చేస్తున్నారని ఆరోపించారు. రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి చాలాసార్లు మాట మార్చారని మండిపడ్డారు. అపరిచితుడు చిత్రంలోని రాము, రెమోలాగా రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. జూన్ మాసంలో బీఆర్ఎస్ మెంబర్ షిప్ ప్రారంభిస్తామని ప్రకటించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కొత్త కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మన పార్టీ నుంచి వెళ్లిన పది మంది ఎమ్మెల్యేలను ఉప ఎన్నికల్లో పండబెట్టి తొక్కే విదంగా ఓడించాలి.. మీ ఆవేశం చూస్తుంటే రాబోయే గద్వాల ఉప ఎన్నికల్లో మనం సామాన్య వ్యక్తిని పెట్టినా గెలుస్తాం అన్నారు.. ఈ శతాబ్దపు అతి పెద్ద మోసం కాంగ్రెస్ ఇచ్చిన అభయహస్తం హామీ అని ఎద్దేవా చేశారు. ఎన్ని రోజులు చూడాలి ఈ కాంగ్రెస్ దరిద్రాన్ని అని అందరూ అడుగుతున్నారు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. ఇక, గతంలో నీళ్లు, నిధులు, నియామకాలు అని మనం పని చేస్తే కాంగ్రెస్ పార్టీ నిందలు, దందాలు, చందాలు అని పని చేస్తుంది అని కేటీఆర్ తెలిపారు. ముఖ్యమంత్రి మాటలు వింటుంటే ఆయన మానసిక స్థితి మీద అనుమానం కలుగుతుంది అని పేర్కొన్నారు. అప్పులు పుట్టట్లేదు అంటాడు ఆయనే లక్ష యాభై కోట్ల అప్పు చేసిన అంటాడు.. మరో మూడేండ్లు ఈ దరిద్రం అనుభవించాల్సిందే.. రాబోయే ఏ ఎన్నికలు అయినా కారు గుర్తును గెలిపించాల్సిందే అని కోరారు. కేసీఆర్ ముందే చెప్పినా మనం మోసపోయాం.. జూన్ లో మెంబర్షిప్ ప్రారంభం చేసుకుందాం.. గ్రామ స్థాయి నుంచి పార్టీని డెవలప్ చేసుకుందాం అని కేటీఆర్ పిలుపునిచ్చారు.

# ముగిసిన సరస్వతీ నది పుష్కరాలు

(మొదటి పేజి తరువాయి)

కాగా, చివరి రోజు సోమవారం సాయంత్రం 7.30గంటలకు ఆలయ ప్రధాన అర్చకులు, వేద పండితులు, అధికారులు ఆలయ సంప్రదాయాలతో దేవస్థానం నుంచి శోభాయాత్రగా సరస్వతి నది సంగమం వరకు వెళ్లి కలశాలతో ముక్తీశ్వరు డిని అభిషేకించారు. అక్కడే నదీమ తల్లికి హారతి పట్టి చీర, సారెతో సాగనంపి తిరుగు ముఖం పట్టారు. చివరి రోజు కావడంతో రాష్ట్ర నలు మూలల నుంచి సుమారు 3.50 లక్షల మంది సందర్శకులు కాళేశ్వరానికి వచ్చి స్నానాలు ఆచరించారు. అనంతరం ముక్తీశ్వర స్వామిని దర్శించు కున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే పర్యవేక్షణలో ఆయా శాఖల అధికారులు పకడ్బందీ వసతులు కల్పించారు. గత 11రోజులుగా గోదావరి, ప్రాణహిత, అంతర్వాహిని సరస్వతీ త్రివేణి సంగమంలో పుష్కర స్నానం, స్వామి వారి దర్శనం కోసం వచ్చిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం తాగునీటి సరఫరా, త్రివేణి సంగమం వరకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించింది. వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. వైద్య ఆరోగ్యశాఖ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ఓఆర్ఎస్, అస్వస్థతకు గురైన భక్తులకు వైద్య సేవలు అందించింది. పంచాయతీరాజ్ విభాగం మూడు షిఫ్టుల వారీగా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించింది. ఆర్‌డబ్ల్యుఎస్ శాఖ ద్వారా మంచినీరు, మరుగుదొడ్ల నిర్వ హణ చేపట్టారు. విద్యుత్ శాఖ ద్వారా నిరంతరం విద్యుత్ సరఫరా చేశారు. చిన్నారులు ఆట బొమ్మల కొనుగోళ్లు, శీతల పానీయాలు, నిమ్మ రసం, లస్సీ, విజయ డెయిరీ ఉత్పత్తులు, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ ఏర్పాటు చేసిన తాగునీరు సేవించి ఎండ తీవ్రత నుంచి ఉపశమనం పొందారు.

# విద్యుత్ సమస్య రాకుండా చేస్తాం

(మొదటి పేజి తరువాయి)

నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలంలో సోమవారం విద్యుత్ సబ్‌స్టేషన్ల ప్రారంభం, శంకుస్థాపన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో భట్టి ప్రసంగిస్తూ.. కేసీఆర్ చుట్టూ దెయ్యాలు ఉన్నాయని ఆయన కూతురు కవిత ఇప్పుడు చెబుతున్నారు.. కానీ ఎన్నికల ముందే రాష్ట్ర ప్రజలు ఈ దెయ్యాలను వదిలించుకొని ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారని అన్నారు. వారు రాష్ట్రాన్ని లూటీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో రెండు దశాబ్దాలపాటు రాష్ట్ర అభివృద్ధికి కావాల్సిన ప్రణాళికలను ప్రజా ప్రభుత్వం చేస్తోందని తెలిపారు. తన దగ్గరకు ఇప్పుడు ఎవరూ రావడం లేదని కేసీఆర్ దు్ఃఖ పడుతున్నారని ఎద్దేవా చేశారు. వందమంది కేసీఆర్‌లు అడ్డం వచ్చినా రాష్ట్ర ప్రగతి ఆగదని స్పష్టం చేశారు. కులగణనను విజయవంతంగా ఎలా పూర్తి చేశారని దేశంలోని మిగతా రాష్ట్రాల వారు అడుగుతున్నారని తెలిపారు. పదేండ్లు పాలించిన కేసీఆర్ ఉద్యోగులకు రూ.పది వేల కోట్ల బకాయిలు పెడితే.. తాము అధికారంలోకి వచ్చాక అందులో రూ.ఎనిమిది వేల కోట్ల బకాయిలు క్లియర్ చేశామని చెప్పారు. ప్రజా సంక్షేమ పథకాలు ఉన్నాయి కాబట్టి మిగతా బకాయిలను దశలవారీగా పూర్తి చేస్తామని ఉద్యోగులను ఒప్పించా మని తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్రంలో 10 సంవత్సరాల పాటు కేసీఆర్ ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారని విమర్శించారు. తాము ఏడాదిలోనే లక్ష ప్రభుత్వ ఉద్యోగాల కలను సాకారం చేశామన్నారు. 57 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. మరో 30వేల ఉద్యోగాలు ప్రాసెస్‌లో ఉన్నాయని తెలిపారు. ఉద్యోగం రాని యువత కోసం రూ.9,000 కోట్లతో రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకాన్ని తీసుకొచ్చామని అన్నారు.

**కేసీఆర్ మీకు దుఃఖం ఎందుకు?**

రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర ఇస్తున్నందుకా, సన్నధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తున్నందుకా? మీకు దుఃఖం ఎందుకు? అని కేసీఆర్‌ను భట్టి విక్రమార్క ప్రశ్నించారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని పదేండ్లలో వాయిదాల పద్ధతిన మాఫీ చేస్తే.. అది ఆనాడు బ్యాంకు వడ్డీలకే సరిపోయిందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరంభంలోనే ఒకేసారి రూ.22 వేల కోట్ల రైతు రుణమాఫీని విజయవంతంగా పూర్తి చేశామన్నారు. రైతులే కాదు భూమిలేని కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట ప్రతి సంవత్సరం రూ. 12 వేలు అందిస్తున్నామని, రైతులకు రూ. 2,000 అదనంగా పెంచి రైతు భరోసా ఇస్తుండడాన్ని చూడలేక ఫామ్‌హౌస్‌లో పడుకున్న కేసీఆర్ కన్నీరు పెడుతున్నారని ఎద్దేవా చేశారు.

# దేశంలో వెయ్యి దాటిన కరోనా కేసులు..

(మొదటి పేజి తరువాయి)

బారినపడటం ఆందోళన కలిగిస్తోంది. ఇక కేరళలో కేసుల సంఖ్య 400 దాటింది. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 1009 ఉంది. అయితే గడిచిన వారం రోజుల్లోనే 750 మందికి కొత్తగా కరోనా సోకింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించింది. ఈ మధ్య ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తోపాటు చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీవల సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటున్నారని వైద్య నిపుణులు తెలిపారు. అవే ఉపరకాలను భారత్‌లో గుర్తించినట్లు ఇటీవల ఇండియన్ సార్స్ కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం గత వారం వెల్లడించింది. కేసులపరంగా కేరళ మొదటి స్థానంలో ఉండగా.. తర్వాత మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లలో వైరస్ తీవ్రత ఎక్కువగా కనిపిస్తోంది. తాజాగా బీహార్‌లో తొలి కేసు నమోదైంది. అయితే కరోనా కేసులు నమోదవుతున్నప్పటికీ వాటి తీవ్రత తక్కువేనని కేంద్ర ఆరోగ్యశాఖ ఇటీవల పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపింది.

# త్వరలోనే పీసీసీ కార్యవర్గ కూర్పు

(మొదటి పేజి తరువాయి)

సతిసమేతంగా రాహుల్‌ని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేబినెట్‌లో బీసీలకు తగిన ప్రాతినిధ్యం ఉండాలని కోరినట్లు చెప్పారు. కేబినెట్ కూర్పుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని రాహుల్ చెప్పారన్నారు. రాష్ట్రానికి సంబంధించి కొన్ని విషయాలపై చర్చించినట్లు- తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణం, జై బాపు, జై భీమ్ కార్యక్రమాల గురించి ఆయనకు వివరించినట్లు చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓబీసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ- అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయంత్రం కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీని కుటుంబ సమేతంగా కలిశారు. రాహుల్ గాంధీని కుటు-ంబ సమేతంగా మర్యాదపూర్వకంగా కలిశానని తెలిపారు. తెలంగాణకి సంబంధించిన కొన్ని అంశాలపై రాహుల్ కి వివరించాను.. అలాగే, వీలైనంత త్వరగా రాష్ట్ర కేబినెట్ కూర్పు చేయాలని మనవి చేశాను.. త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.. మంత్రివర్గ విస్తరణతో పాటు త్వరలోనే పీసీసీ కమిటీల ప్రకటన ఉంటుంది అన్నారు. అయితే, రాష్ట్ర కేబినెట్ విస్తరణ విషయంలో అధిష్టానానికి మేం మా అభిప్రాయం చెప్పామని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మంత్రి వర్గ విస్తరణలో బీసీలకు ప్రాతినిధ్యం ఉండాలని కోరుతున్నాం.. రాష్ట్రానికి సంబంధించిన అన్ని అంశాలు.. కేసి వేణుగోపాల్ పార్టీ అధిష్టాన పెద్దలతో మాట్లాడుతున్నారు.. ఒకట్రెండు రోజుల్లో పీసీసీ కార్యవర్గ ప్రకటన ఉంటుందని మహేష్ గౌడ్ వెల్లడించారు. ఇదిలావుంటే కాంగ్రెస్ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి హస్తం పార్టీ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే, ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం నిర్వహించింది. ఈ సమావేశం ముగిసిన తర్వాత కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి. హన్మంతరావు మాట్లాడుతూ.. త్వరలోనే రాహుల్ గాంధీకి ధన్యవాద సభ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. భారత జోడో యాత్రలో రాహుల్ గాంధీ కీలక నిర్ణయం ప్రకటించాడు.. అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని అప్పుడే వెల్లడించారు.. అందులో భాగంగానే.. దేశంలోనే మొట్ట మొదట తెలంగాణలో కులగణన చేశామని హన్మంతరావు తెలిపారు. రాబోయే లోకల్ బాడీ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు జరుగుతాయని మాజీ ఎంపీ వి. హన్మంతరావు పేర్కొన్నారు. ఆలిండియా కాంగ్రెస్ కమిటీ- ఆధ్వర్యంలో.. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల నుంచి బీసీ నేతలను పిలిచి సమావేశం నిర్వహించారు.. అయితే, మోడీ పదేళ్లు ప్రధానిగా ఉన్నా.. బీసీలకు మాత్రం మేలు చేయడం లేదు అని ఆరోపించారు. ఓబీసీ ఎంపీల కన్వీనర్ గా మూడు సార్లు ప్రధానిని కలిశాను.. కులగణన చెయ్యాలని కోరాను.. కానీ, ఇప్పటి వరకు చేయలేదు.. త్వరలోనే కులగణన చేస్తామని చెప్పారని వీహెచ్ వెల్లడించారు.

# 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానం

(మొదటి పేజి తరువాయి)

సంతకం వల్ల 10 నుంచి 15 నిముషాలలోనే రిజిస్ట్రేషన్ పక్రియ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సచివాలయంలోని తన కార్యాలయంలో స్టాంప్స్,రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్‌తో కలిసి స్లాట్ బుకింగ్ విధానం, పని భారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్‌ల పోస్టింగ్, పదోన్నతి పొందిన ఉద్యోగులకు పోస్టింగ్‌లపై మంత్రిగారు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌తోపాటు- రిజిస్ట్రేషన్ పక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పఠాన్‌చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా ఎస్ ఆర్ వోలను నియమించారు. అవినీతికి దూరంగా ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ప్రభుత్వ పేరు ప్రతిష్టలు పెంచేవిధంగా సబ్ రిజిస్ట్రార్‌ల పనితీరు ఉండాలన్నారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# దేశంలో వెయ్యి దాటిన కరోనా కేసులు..

## ఒక్క కేరళలోనే..!



తెలంగాణవీణ, న్యూఢిల్లీ,
దేశంలో కరోనా వైరస్ మళ్లీ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు పెరుగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీ లో యాక్టివ్ కేసుల సంఖ్య 104కు చేరింది. అక్కడ గడిచిన వారం రోజుల్లోనే ఏకంగా 99 మంది కరోనా బారినపడటం ఆందోళన కలిగిస్తోంది. ఇక కేరళలో కేసుల సంఖ్య 400 దాటింది. ఇవాళ దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 1009 ఉంది. అయితే గడిచిన వారం రోజుల్లోనే 750 మందికి కొత్తగా కరోనా సోకింది. కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించింది.ఈ మధ్య ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తోపాటు చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీవల సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటున్నారని వైద్య నిపుణులు తెలిపారు. అవే ఉపరకాలను భారత్‌లో గుర్తించినట్లు ఇటీవల ఇండియన్ సార్స్ కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం గత వారం వెల్లడించింది. కేసులపరంగా కేరళ మొదటి స్థానంలో ఉండగా.. తర్వాత మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లలో వైరస్ తీవ్రత ఎక్కువగా కనిపిస్తోంది. తాజాగా బీహార్‌లో తొలి కేసు నమోదైంది. అయితే కరోనా కేసులు నమోదవుతున్నప్పటికీ వాటి తీవ్రత తక్కువేనని కేంద్ర ఆరోగ్యశాఖ ఇటీవల పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపింది

# పాక్‌కు గూఢర్యం చేస్తున్న సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి

## ఉద్యోగి మోతీరామ్‌ను అరెస్ట్ చేసిన ఎన్ఐఎ



తెలంగాణవీణ, న్యూఢిల్లీ,
పాకిస్థాన్‌కి గూఢచర్యం చేస్తున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్ తర్వాత కేంద్రం అప్రమత్తమైంది. దేశవ్యాప్తంగా పాకిస్థాన్ కోసం పని చేస్తున్న వ్యక్తులను జల్లెడ వేసి పట్టుకొనే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. దీంతో ఇప్పటికే పలువురు అనుమానితుల్ని అరెస్ట్ చేశారు. తాజాగా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) ఉద్యోగి మోతీరామ్ జాట్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ అధికారులు అరెస్ట్ చేశారు. పాక్ ఇం-టె-లిజెన్స్ అధికారులకు మోతీరామ్ సున్నిత సమాచారం అందిస్తున్నట్లు గుర్తించారు. 2023 నుంచి పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి మోతీరామ్ టచ్‌లో ఉన్నట్లు బయటపడింది. అనంతరం అతడిని ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. కోర్టు అతనికి జూన్ 6వ తేదీ వరకూ ఎన్ఐఎ (కఒఆ) కస్టడీలో ఉండాలని ఆదేశించింది. మోతీరామ్‌పై వచ్చిన ఆరోపణలు దేశ భద్రతకు పెను ముప్పుగా మారే అవకాశం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. అతను పాకిస్థాన్‌కు ఏ విధమైన రహస్యాలు అందించాడో విచారణలో వెలికి తీయాలని పేర్కొంది. మోతిపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం సెక్షన్ 15, సెక్షన్ 16, సెక్షన్ 18 కింద కేసులు నమోదు చేశారు.

GS9TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# ముంబయిలో భారీ వర్షాలు..

## 107 ఏళ్ల నాటి రికార్డు బ్రేక్..!



తెలంగాణవీణ, న్యూఢిల్లీ,
ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో వర్షాలు దంచికొడుతున్నాయి. గత 75 సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా నైరుతి రుతుపవనాలు ముందస్తుగా ప్రవేశించాయి. ఈ క్రమంలో భారీ వర్షం కురిసింది. ఫలితంగా 107 సంవత్సరాల రికార్డు బద్దలయ్యింది. మే మాసంలో 107 సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో భారీ వర్షం కురిసింది. ముంబయికి నైరుతి రుతుపవనాలు చేరాయని వాతావరణశాఖ తెలిపింది. సాధారణంగా జూన్ 11 వరకు వస్తుండగా.. ఈ సారి మాత్రం 16 రోజుల ముందుగానే వచ్చాయని తెలిపింది. భారత వాతావరణ శాఖ శాస్త్రవేత్త సుష్మా నాయర్ మాట్లాడుతూ.. గతంలో నైరుతి రుతుపవనాలు తొలిసారిగా 1956 మే 29న ముంబయికి ముందస్తుగా చేరాయని.. ఆ తర్వాత 1962, 1971లో అదే రోజుల్లో వచ్చినట్లుగా పేర్కొంది.రుతుపవనాల ఆగమనంతో ఉదయం 8.30 నుంచి 11.30 గంటల మధ్య కొలాబాలో 105.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత శాంటాక్రూజ్ (55 మిల్లీమీటర్లు), బాంద్రా 68.5, జుహు విమానాశ్రయం 63.5, చెంబూర్ 38.5, విక్రోలి 37.5 , మహాలక్ష్మి 33.5, సియోన్ 53.5లో మిల్లీమీటర్ల వర్షాపాతం రికార్డయినట్లు వాతావరణశాఖ తెలిపింది. జడివాన కారణంగా ముంబయిలోని అనేక లోతట్టు ప్రాంతాలతో పాటు రైల్వే ట్రాక్‌లు నీటితో నిండిపోయాయి. దాంతో ఉదయం రోడ్లు, స్థానిక రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది. బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో ముంబయిలో కొన్ని గంటల పాటు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. సెంట్రల్ రైల్వే నెట్‌వర్క్‌లోని మసీదు, బైకుల్లా, దాదర్, మాటుంగా, బద్లాపూర్ రైల్వే స్టేషన్లలో భారీ వర్షాల కారణంగా ట్రాక్‌లు నీట మునిగాయి.కింగ్స్ సర్కిల్, మంత్రాలయ, దాదర్ టీటీ ఈస్ట్, పరేల్ టీటీ, కలచౌకి, చింఛ్పోక్లి, దాదర్ స్టేషన్ వంటి లోతట్టు ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచింది. సెంట్రల్ రైల్వే హార్బర్ లైన్‌లోని వడాలా రోడ్, ఛత్రపతి శివాజీ మహారాజ్ టెర్మినస్ మధ్య సబర్బన్ రైలు సర్వీసులు ఉదయం 10.25 గంటల నుంచి నిలిచిపోయాయి. వర్షం కారణంగా దృశ్యమానత తగ్గిందని.. ఫలితంగా ట్రాఫిక్ నెమ్మదించిందని ట్రాఫిక్ అధికారులు తెలిపారు. వర్షాల నేపథ్యంలో సముద్రంలో అలలు 4.75 మీటర్లకు పెరగవచ్చని బీఎంసీ పేర్కొంది. సాయంత్రం 5.18 గంటలకు 1.63 మీటర్లు, మంగళవారం ఉదయం 5.21 గంటలకు 0.04 మీటర్ల వరకు అలలు పెరిగే అవకాశం పేర్కొంది.

# బంగ్లాను అమెరికాకు అమ్మే యత్నాలు

## యూనస్ ప్రభుత్వంపై షేక్ హసీనా మండిపాటు



తెలంగాణవీణ,న్యూఢిల్లీ,
మహమ్మద్ యూనస్ ఆధ్వర్యంలోని తాత్కాలిక ప్రభుత్వం దేశాన్ని అమెరికాకు అమ్మేస్తున్నారని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా తీవ్రంగా విమర్శించారు. తన అవామీలీగ్ పార్టీని యూనస్ సర్కార్ నిషేధం విధించడాన్ని ఆమె ఖండించారు. అది రాజ్యాంగ విరుద్ధమన్నారు. తన పార్టీ ఫేస్ బుక్ ఖాతాలో షేక్ హసీనా ఆడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. యూనస్ తీవ్రవాద గ్రూప్ ల సాయంతో బంగ్లాదేశ్ ప్రభుత్వంపై అధిపత్యాన్ని చేజిక్కించుకున్నారని ఆమె విమర్శించారు. విద్యార్థుల ఆధ్వర్యంలో ప్రారంభమైన ఉద్యమం ఉధృతంగా మారడంతో అప్పటి ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేసి, బంగ్లాదేశ్ నుంచి పరారైన తర్వాత 2024 ఆగస్టు 7న మహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి తాత్కాలిక నాయకుడుగా నియమితులయ్యారు. డిసెంబర్ లోగా బంగ్లాదేశ్ లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించాలని ఆర్మీ హెచ్చరించిన నేపథ్యంలో యూనస్ రాజీనామా చేస్తానని బెదిరించినట్లు- వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో షేక్ హసీనా ఈ విమర్శలు చేశారు. తన ప్రభుత్వంలో అంతర్జాతీయ గుర్తింపు పొందిన యూనస్ తన ప్రభుత్వం తీవ్రంగా కంట్రోల్ చేసిన టెర్రరిస్ట్ లకే ప్రభుత్వ పగ్గాలు అప్పగించారని ఆమె విమర్శించారు. సెయింట్ మార్టిన్స్ ద్వీపం కోసం అమెరికా చేసిన డిమాండ్ ను బంగ్లా తొలి ప్రధాని ఆమె తండ్రి ముజిబుర్ రహ్మాన్ అంగీకరించలేదని, దానికోసమే ఆయన తన ప్రాణాలు అర్పించారని, అలాగే తాను అధికారంలో ఉన్నంతకాలం దేశాన్ని అమ్మాలని తాను ఎన్నడూ
అనుకోలేదని షేక్ హసీనా వివరించారు.

# ప్రభాకర్‌రావుకు యూఎస్ కోర్టు షాక్

## - రాజకీయ ఆశ్రయమివ్వాలనే వినతికి నిరాకరణ



తెలంగాణవీణ, హైదరాబాద్
అమెరికాలో ఉన్న రాష్ట్ర ఎస్ఐబీ మాజీ ఐజీ ప్రభాకర్‌రావుకు అమెరికా కోర్టు షాక్ ఇచ్చింది. ఫోన్‌ట్యాపింగ్ కేసులో కీలకమైన నిందితుడిగా ఉన్న ప్రభాకర్‌రావు అమెరికాలో ఉన్న విషయం విదితమే. కాగా, తనకు యూఎస్‌లో రాజకీయ ఆశ్రయమివ్వాలని కోరుతూ అక్కడి కోర్టులో పెట్టుకున్న పిటిషన్‌కు ఎదురుదెబ్బ తగలింది. ప్రభాకర్‌రావుకు రాజకీయ ఆశ్రయమివ్వటానికి నిరాకరిస్తూ అమెరికాలోని కిందిస్థాయి కోర్టు ఆదేశించింది. దీంతో ప్రభాకర్‌రావు తప్పనిసరిగా భారత్‌కు రావాల్సిన పరిస్థితులు ఎదురయ్యాయని ఇక్కడి పోలీసు ఉన్నతాధికార వర్గాలు భావిస్తున్నాయి. మరోవైపు, ఇప్పటికే నాంపల్లి కోర్టు తమ ఎదుట హాజరు కావాలంటూ ఈ నెల 31వ తేదీని గడువుగా విధించింది.

# పుతిన్‌కు ఏమైంది?.. పిచ్చి పట్టిందా?: డోనాల్డ్ ట్రంప్




తెలంగాణవీణ,న్యూయార్క్
రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తాజాగా ఉక్రెయిన్‌పై భీకర స్థాయిలో రష్యా తన డ్రోన్లు, మిస్సైళ్లతో దాడి చేసింది. ఈ నేపథ్యంలో మీడియాతో ట్రంప్ స్పందిస్తూ.. పుతిన్ అనుసరిస్తున్న విధానాల పట్ల అసంతృప్తితో ఉన్నట్లు పేర్కొన్నారు. అతనికి ఏమైంది? అనేక మంది ప్రాణాలు బలి తీసుకుంటున్నాడు.. పుతిన్‌కు పిచ్చి పట్టిందా అని ట్రంప్ ఫైర్ అయ్యారు. ఏ కారణం లేకుండానే రష్యా దాడులు చేస్తున్నట్లు ఆరోపించారు.గత వారం రష్యాపై ఉక్రెయిన్ డ్రోన్ దాడుల్ని ఉధృతం చేసింది. సుమారు 764 ఉక్రెయిన్ డ్రోన్లను రష్యా తన భూభాగంలోనే అడ్డుకున్నది. కుర్స్క్ ప్రాంతంలో పర్యటిస్తున్న సమయంలో అధ్యక్షుడు పుతిన్ హెలికాప్టర్ చుట్టూ డ్రోన్ దాడి జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీనికి బదులుగానే రష్యా మిలిటరీ.. ఉక్రెయిన్‌పై అటాక్ చేసింది. కీవ్‌లో ఉన్న డ్రోన్, మిస్సైల్ ప్రొడక్షన్ ప్లాంట్‌పై దాడి చేశారు. ఆదివారం రష్యా జరిపిన డ్రోన్ దాడిలో 12 మంది మృతిచెందారు. సుమారు 367 డ్రోన్లు, మిస్సైళ్లతో రష్యా అటాక్ చేసింది. డ్రోన్లు, మిస్సైళ్ల దాడి సయమంలో ఉక్రెయిన్‌లోని కీలక ప్రాంతాల్లో ఎయిర్ సైరన్లు మోగాయి. న్యూజెర్సీలో రిపోర్టర్లతో మాట్లాడుతూ.. చాన్నాళ్ల నుంచి పుతిన్ తెలుసు అని, నగరాలు, ప్రజలపై రాకెట్లను వదులుతున్నాడని, దీన్ని ఇష్టపడడం లేదని ట్రంప్ తెలిపారు. పుతిన్ క్రేజీగా మారినట్లు తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రుత్‌లో పేర్కొన్నారు.

# గాజాపై ఇజ్రాయిల్ దాడులు

## - 52 మంది మృతి



తెలంగాణవీణ, గాజాస్ట్రిప్
పాలస్తీనీయులపై ఇజ్రాయిల్ పాశవిక దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. సోమవారం తెల్లవారుజామున ఇజ్రాయిల్ సైన్యం చేసిన దాడుల్లో 52 మంది మరణించారు. వీరిలో 36 మంది పునరావాస శిబిరంలో తలదాచుకుంటున్న వారే. నిద్రలో ఉండగానే వీరంతా ఇజ్రాయిల్ దాడుల్లో కన్నుమూశారు. గాజా నగరంలో దరాజ్‌లోని పాఠశాలపై జరిగిన దాడిలో పదుల సంఖ్యలో ప్రజలు గాయపడ్డారని అధికారులు తెలిపారు. ఈ ఏడాది మార్చి నుంచి ఇజ్రాయిల్ తన దాడులను మరింత ఉధృతం చేసిన సంగతి తెలిసిందే. అలాగే దాదాపు 3 మూడు నెలలుగా గాజాలోకి ఆహారం, మందులు, ఇంధనం.. వంటి అనేక ఇతర వస్తువులు ప్రవేశించకుండా అడ్డుకున్న ఇజ్రాయిల్ ఇటీవలే వాటి రవాణాకు అనుమతించింది. అంతర్జాతీయ సంస్థలు, సహాయ బృందాలు గాజాలో కరువు గురించి హెచ్చరించడంతో ఇజ్రాయిల్ తప్పనిసరిగా ఈ నిర్ణయం తీసుకుంది. అయితే గాజాలోకి వస్తున్న ఈ సహాయం ఇక్కడి అవసరాలకు సరిపోదని సంస్థలు చెబుతున్నాయి. కాగా, గాజాను పూర్తిగా స్వాధీనం చేసుకుని, ఇక్కడ ఉన్న 2 మిలియన్లకు పైగా ప్రజల్ని బలవంతంగా వలస వెళ్లేవిధంగా చేసే ఉద్దేశంతోనే ఇజ్రాయిల్ దాడులను కొనసాగిస్తుంది. ఇప్పటికే గాజాలోని అనేక ప్రాంతాలను ఇజ్రాయిల్ నాశనం చేసింది. దాదాపు 90 శాతం ప్రజలు నిరాశ్రయులయ్యారు. ఇజ్రాయిల్ దాడుల్లో ఇప్పటి వరకూ 54వేల మంది పాలస్తీనీయులు

## సంపాదకీయం

# ధాన్యం కొనుగోళ్లు మిథ్య !

తెలుగు రాష్ట్రాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షానికి పలుచోట్ల ధాన్యం తడిసి ముద్దయింది. అనేక ప్రాంతాల్లో కల్లాల్లో ఆరబోసిన ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసిపోయాయి. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యం కారణంగా తడిసి ముద్దవ్వడంతో ఇప్పుడు కొనుగోళ్లకు మళ్లీ ఆందోళన చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. ఏటా ఇదే పరిస్థితి ఉంటోంది. శాశ్వతంగా ధాన్యం సేకరించే విధానం అమలుకావడం లేదు. పండించిన పంటలు అమ్ముకోవడం కూడా గగనంగా మారుతోంది.ప్రభుత్వాలు నతుల చెప్పడమే తప్ప రైతులకు అండగా నిలవడం లేదు. ఇక మద్దతు ధరల మాట సరేసరి. ఇదే అదనుగా దళారుల మోసాలకు రైతులు చిత్తవు తున్నారు. పండించిన పంటలను మద్దతు ధరలకు గ్యారెంటీగా కొనుగోలు చేస్తారన్న గ్యారెంటీ లేదు. సీజన్ వచ్చి దాదాపు నెల రోజులుకావస్తున్నా కొనుగోళ్ల పంచాయితీ జరుగుతోందే తప్ప ధాన్య కాంటాల కెక్కడం లేద. రకరకాల కారణాలతో కొర్రీలుపెడుతున్న మార్కెట్ అధికారులు, తడిసిన ధాన్యం వైపు చూడడం లేదు. కనీసం ధాన్యం తేమగా ఉన్నా తీసుకోవడం లేదు. వాతావరణంలో మార్పులతో ధాన్యం తేమ ఎక్కుతోంది. పొడి ధాన్యం కోసం ఆరబోస్తే తడిసిపోయింది. పలుచోట్ల ధాన్యం కొట్టుకు పోయి. నానా రకాలుగా తంటాలు పడుతున్నరైతులను ఆదుకునేలా కార్యాచరణ చేయకుండా నేతలు రాజకీయాలు చేస్తున్నారు. కొనుగోళ్లలో ఆలస్యం చేస్తున్న అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ ధాన్యం తడిసిపోయిందని వారు ఆరోపిస్తున్నారు.దీనికితోడు రుతుపవనాలు ముందే పలకరించడంతో వాతావరణం చల్లబడింది. ధాన్యంలో తేమకు కారణం అవుతోంది. అక్కడక్కడా వర్షాలు కూడా ధాన్యం తడవడానికి కారణమయ్యింది. దీనికితోడు సకాలంలో ధాన్యం కొనుగోలు చేయడం లేదు. అందువల్లే ఈ దుస్థితి ఏర్పడింది. తమకు న్యాయం చేయాలంటూ రోడ్డు ఎక్కి నిరసన వ్యక్తం చేస్తున్న రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాధానం ఇచ్చుకోవాలి. పరస్పర విమర్శలు,ఆందోళనలతో రైతులను మోసం చేసే యత్నాలను కట్టిపెట్టాలి. ఇకపోతే తెలంగాణలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగిందని సిఎం రేవంత్ రెడ్డి ఇటీవల నీతి ఆయోగ్ సమావేశలోనూ ప్రకటించారు. వరిధాన్యం ఉత్పత్తితో దేశానికే ధాన్యాగారంగా మారింది. ఆహారపంటల ఉత్పత్తిలో దేశంలో పంజాబ్ తర్వాత తెలంగాణ నిలిచిందని కేంద్రం కూడా ఒప్పుకుంది. అయితే ఆహారధాన్యాల ఉత్పత్తిలో రైతులు పడుతున్న కష్టాలను ప్రభుత్వాలు ఏనాడూ గుర్తించడం లేదు. ఇకపోతే స్థాయికి మించి ఉత్పత్తి జరిగినప్పుడు వాటినేం చేయాలన్నది కేంద్రమే ఆలోచించాలి. వరిధాన్యాన్నే తీసుకుంటే.. దక్షిణాది రాష్ట్రాల్లోనే బియ్యాన్ని ఆహారంగా ఎక్కువగా తీసుకుంటారు. ఉత్తర భారతంలో గోధుమ ప్రధాన ఆహారం. దేశీయ అవసరాలకు మించి వరిధాన్యం ఉత్పత్తి అయినప్పుడు ఆ ధాన్యాన్ని ఎగుమతి చేయటం ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలి. అనేక దేశాలు అన్నం కోసం అల్లాడుతున్నాయి. మనదేశంలో కూడా చాలామందికి నేటికీ తిండిగింజలకు నోచుకోవడం లేదు. వరిధాన్యం ఉపయోగించుకునేందుకు వ్యవసాయా ధారిత పరిశ్రమలు నెలకొల్పాలి. ఇవేవీ చేయకుండానే ఇప్పటికే నిల్వలు పేరుకుపోయాయని, అవసరాని కన్నా ఉత్పత్తి ఎక్కువ ఉంటే తామేమీ చేయలేమని చేతులెత్తేయటం బాధ్యతారాహిత్యమే కాగలదు. ధాన్యం సేకరణలో విస్పష్ట విదానం ఉండాలి. తెలంగాణ, ఇప్పుడిప్పుడే కష్టాల నుంచి గ్టటెక్కుతున్నది. గతంలో 40 లక్షల ఎకరాలకు మించని సాగు భూమి, నేడు కోటి 20 లక్షల ఎకరాలకు చేరుకున్నది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలో ప్రధాన పంట అయిన వరి దిగుబడి రికార్డు స్థాయిలో వచ్చింది. రాష్ట్ర అవసరాలనే తీసుకుంటే ఒక పంటలో వచ్చే ధాన్యమే సరిపోతుంది. మిగతా ధాన్యాన్ని కొనాల్సిన బాధ్యత కేంద్రానిదే కాగలదు. ధాన్యం కొనుగోళ్లలో ఉన్న తిరకాసును పక్కన పెట్టాలి. కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలు తీవ్ర ఘర్షణపూరితంగా మారకుండా చూసుకోవాలి. ఎపిలోనూ ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు నానా అగచాట్లు పడుతున్నారు. ఈ క్రమంలో కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు నత్తనడకన సాగుతున్నాయి. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి 20 రోజులైనా లారీలు రావడం లేదనే సాకుతో కాంటా వేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ యాసంగి సీజన్‌లో ప్రభుత్వం మండలాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. అయితే ఏ ఒక్క కేంద్రంలోనూ కొనుగోళ్లు సక్రమంగా జరగకపోవడంతో రైతులు రోజుల తరబడి అక్కడే పడిగాపులుకాస్తున్నారు. సరిపడా గన్నీ బ్యాగులు లేవని, కొనుగోలు చేసిన ధాన్యం లోడింగ్ కోసం లారీలు రావడం లేదని నిర్వాహకులు సాకులు చెప్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో పక్షపాతం చూపిస్తూ.. నిర్వాహకులు తమకు అనుకూలంగా ఉన్న వారి ధాన్యం ముందుగా కాంటా వేసి.. మిగతా వారిని పట్టించుకోవడం లేదని,పైగా తేమశాతం పేరుతో సాకులు చెప్తూ నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

# అజ్జకోలు వరకు బీటీ రోడ్డును ఏర్పాటు చేయండి

## -కలెక్టర్ ఆదర్శ్ సురభి కి వినతి



**తెలంగాణవీణ, మదనాపూర్ ప్రతినిధి**

వనపర్తి జిల్లా,మదనాపురం మండలంలోని,ఎర్రగట్టు నుండి అజ్జకోలు వరకు బీటీ రోడ్డును ఏర్పాటు చేయాలని ఆర్టీఐ ఆక్టివిస్ట్ పోరమ్ మండల అధ్యక్షులు కావలి అశోక్ కుమార్ అధ్వర్యంలో గ్రామ యువకులు వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి కి సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా కావలి అశోక్ కుమార్ మాట్లాడుతూ అడ్జకొల్లి గ్రామ ప్రజలు మదనాపూర్ మండల కేంద్రానికి రాకపోకలు కొనసాగాలంటే రహదారి అధ్వానంగా తయారైందని, తక్షణమే మరమ్మతులు చేయించాలని అజ్జ కొల్లి గ్రామ యువకులు కలెక్టర్ గారికి విన్నవించడం జరిగింది.గ్రామ ప్రజలు,మండల,జిల్లా కేంద్రానికి,తరచుగా రవాణా చేయాల్సి వస్తున్నప్పుడల్లా రోడ్డు మార్గం సరిగ్గా లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారన్నారు. అత్యవసర సమయాల్లో గర్భిణీ స్త్రీలకు,వృద్ధులను చికిత్సల కోసం తీసుకెళ్తున్నప్పుడు చాలా ఇబ్బందులు తలెత్తుతున్నాయని గుర్తు చేశారు.గ్రామ ప్రజల రవాణ కోసం యువకులం కలిసి 5కిలో మీటర్ల వరకు గుంతలను మట్టితో పూడ్చి రోడ్డును ప్రస్తుతానికి సరి చేశామన్నారు.ప్రస్తుతం వర్షాకాలం వస్తున్న నేపథ్యంలో అట్టి రోడ్డు కూడా పూర్తిగా దెబ్బ తింటుందని, వ్యవసాయానికి పేరు గాంచిన అజ్జకోలు గ్రామానికి బీటీ లేకపోవడం వల్ల ప్రజలు సైతం అవేదన చెందుతున్నారన్నారు. అధికారులు చొరవ చూపి అందరి శ్రేయస్సు కోసం ఎర్రగట్టు నుండి అజ్జకోలు గ్రామం వరకు బీటీ రోడ్డు ఏర్పాటుకు కృషి చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో కుర్వ విష్ణు, షేక్ అశోక్,మొగిలి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# శిధిలావస్థలో ఉన్న డ్రైనేజీ పై ఉన్న పై కప్పును పునర్నిర్మించాలి

-ఎస్సీ కాలనీ,యువకులు.

-పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేత



**తెలంగాణవీణ, అడ్డాకుల ప్రతినిధి**

అడ్డాకుల మండల కేంద్రంలోని ఏడో వార్డు కాలనీ రోడ్డు నుంచి నేషనల్ హైవే 44 కి గల, సర్వీస్ రోడ్డుని కలుపుకొని ఉన్న,మలుపు దగ్గర అండర్ డ్రైనేజీ శిథిలావస్థలో ఉంది. దాని పైన ఉన్న రోడ్డు,రోజు రోజుకి కూలిపోవడం జరుగుతుంది,ఆ యొక్క రోడ్డు ఎమ్మార్వో,ఎంపీడీఓ, కార్యాలయాలకు గవర్నమెంట్ హాస్పిటల్ కి గాని,ప్రభుత్వ కార్యాలయాలకు,వెళ్లే ప్రధానమైన రోడ్డు.అడ్డాకులకు సంబంధించిన అంబులెన్స్ కూడా అత్యవసర సమయాల్లో అదే రోడ్డుపై వెళ్తుంది అటువంటి రోడ్డు ఈరోజు శిథిలావస్థకు చేరింది.ఇప్పుడు వర్షాకాలం రాబోతుంది కనుక ఆ డ్రైనేజీ పై ఉన్న రోడ్డు మరింత కూలిపోయే అవకాశం ఉంది. అంబులెన్స్,గానీ మరీ ఇతర ద్విచక్ర వాహనదారులు,గాని ఆ టర్నింగ్ లో పడిపోయి ప్రమాదం జరిగే అవకాశం ఉంది ఈ విషయంపై ఎస్సీ కాలనీకి సంబంధించిన యువకులు పంచాయతీ కార్యదర్శి కి వినతి పత్రం అందించి,వెంటనే ఆ డ్రైనేజీపై బ్రిడ్జి నిర్మించి కోరారు.ఈ కార్యక్రమంలో అడ్డాకుల ఎస్సీ కాలనీ యువకులుపాతిరి ప్రసాద్ బి.ఎస్.పి పార్టీ మండల అధ్యక్షులు.

మునగల శెట్టి బాలరాజు కేవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు. మునగల సుదర్శన్ సామాజిక కార్యకర్త.మునగల మనోహార్ కెవిపిఎస్ జిల్లా నాయకులు.పాతిరి నాగవర్ధన్ మండల కోశాధికారి(ఆర్ టి ఐ).మునగల సునీల్ టిఆర్ఎస్ కార్యకర్త,ఎస్సీ కాలనీ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాలకు చదువుని దూరం చేసే కుట్రలో భాగమే గురుకులాల రద్దు

## ఎర్ర అఖిల్ కుమార్ పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు




**తెలంగాణవీణ, సూర్యాపేట ప్రతినిధి**

అణగారిన వర్గాలకు చదువుని దూరం చేసే కుట్రలో భాగమే గురుకులాలను రద్దు చేయడం అని పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ అన్నారు.సోమవారం రాష్ట్రవ్యాప్తంగా బాల,బాలికల 12 ఇంటర్ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలు మూసివేతను విరమించుకోవాలని పి డి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేఖర్ల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్ మాట్లాడుతూ 1985 సంవత్సరం నుండి నేటి వరకు ఇంగ్లీష్ మీడియంలో దళిత విద్యార్థులకు విద్యను బోధిస్తూ ఎన్నో అవకాశాలు అందించడం జరిగిందన్నారు. కానీ నేటి కాంగ్రెస్ హయాంలో 12 సాంఘిక సంక్షేమ బాల, బాలికల గురుకుల కళాశాల ఇంటర్ విద్యను దళిత విద్యార్థులకు దూరం చేయడం దుర్మార్గమన్నారు.ఈ 12 గురుకులాలలో నాలుగు బాలురకు సంబంధించినవి ఎనిమిది బాలికలకు సంబంధించిన గురుకులాలు ఉన్నాయన్నారు.12 గురుకులాలు మూసివేత వలన ఒక్కో గురుకులంలో 160 మంది చొప్పున విద్యార్థులు దాదాపు 2000 మంది విద్యార్థులు విద్యకు దూరం అవుతారని ఆవేదన వ్యక్తం చేశారు.దాదాపు 200మంది ఉద్యోగాలు కోల్పోయి నిరుద్యోగులుగా మారే అవకాశం ఉందన్నారు ఈ విధంగా దళిత విద్యార్థులకు అన్యాయం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవరించడం సిగ్గుచేటన్నారు.

**ఇదేనా దళిత విద్యార్థులు కలలుగన్న తెలంగాణ,,,,?**

విద్యను దూరం చేయడమేనా ప్రజాపాలన అని ప్రశ్నించారు. వెంటనే గురుకులాల్లో ఇంటర్ విద్యార్థులకు సంబంధించిన కళాశాల మూసివేత విరమించుకుని రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో నెలకొన్న మౌలిక సదుపాయాలు,టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది నియమించాలని,విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు సూరం విజయ్, వినయ్,వివేక్, సన్నీ,సాయి, మాతంగి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఎనిమిది రాజ్యసభ స్థానాలకు జూన్ 19న పోలింగ్



**తెలంగాణవీణ, న్యూఢిల్లీ:**

రెండు రాష్ట్రాల్లో ఖాళీ కాబోతున్న ఎనిమిది రాజ్యసభ స్థానాల కు వచ్చే నెల 19న పోలింగ్ జరగనుంది. పోలింగ్ ముగియగానే అదేరోజు ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. అసోం లో రెండు, తమిళనాడు లో ఆరు రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్నాయి.అసోంలో రాజ్యసభ సభ్యులు రంజన్ దాస్, బీరేంద్ర ప్రసాద్ బైస్యల పదవీకాలం జూన్ 14న ముగియనుంది. అదేవిధంగా తమిళనాడులో ఆరుగురు సభ్యులు అన్బుమణి రామదాస్, ఎం షణ్ముగం, ఎన్ చంద్రశేగరన్, ఎం మహ్మద్ అబ్దుల్లా, పీ విల్సన్, వైకో జూలై 24న పదవీ విరమణ చేయనున్నారు. ఈ ఎన్నికలకు సంబంధించిన జూన్ 2న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. నామినేషన్‌ల దాఖలుకు జూన్ 9 వరకు గడువు ఇవ్వనున్నారు. జూన్ 10 నామినేషన్‌ల స్క్రూటినీ నిర్వహించనున్నారు. అభ్యర్థిత్వాన్ని వదులుకోవడానికి తుది గడువు జూన్ 12. జూన్ 19న పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 23తో ఈ రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల ప్రక్రియ పూర్తిగా ముగియనుంది.

# మిస్ తెలుగు యూఎస్ఏ 2025 పోటీల్లో సత్తా చాటిన

## హైదరాబాద్ అమ్మాయి చూర్ణిక ప్రియా కొత్తపల్లి....











**తెలంగాణవీణ,హైదరాబాద్ :**
అమెరికాలో అట్టహాసంగా నిర్వహించిన మిస్ తెలుగు యూఎస్ఏ-2025 అందాల పోటీల్లో హైదరాబాద్ అమ్మాయి, ఏఎస్ రావు నగర్ భవాని నగర్ కాలనీకి చెందిన చూర్ణిక ప్రియా కొత్తపల్లి సత్తా చాటింది. ఈ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచిన చూర్ణిక ప్రియా, పీపుల్స్ ఛాయిస్ అవార్డును కూడా గెలుచుకుని రెండు కిరీటాలను సొంతం చేసుకుంది.ఆదివారం రాత్రి జరిగిన ఈ వేడుకల్లో నిర్వాహకులు చూర్ణిక ప్రియాకు అవార్డులను అందజేసి అభినందించారు. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 11:30 గంటలకు ఈ విజయం ఖరారైంది. చూర్ణిక ప్రియా ఈ విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, తనకు మద్దతునిచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపింది. ఆమె విజయం హైదరాబాద్ నగరానికి, తెలుగువారికి గర్వకారణమని పలువురు అభినందించారు . గత ఐదు నెలలుగా జరుగుతున్న మిస్ తెలుగు యూఎస్ఏ అందాల పోటీల్లో,సుమారు 5000 మంది ముద్దుగుమ్మలు పాల్గొన్నారు. వివిధ దశల్లో జరిగిన పోటీల్లో చూర్ణిక ప్రియ కొత్తపల్లి విజయం సాధిస్తూ ఫైనల్లో 20 మంది బృందం జాబితాలోకి అర్హత సాధించింది. ఐదు దశల్లో జరిగిన ఫైనల్స్లో మిస్ తెలుగు యూఎస్ఏ టైటిల్ రన్నర్ అప్ గా , పీపుల్స్ ఛాయిస్ విభాగంలో 7200 పైగా ఓట్లను సాధించి 1300 ఓట్ల మెజార్టీతో అవార్డును సొంతం చేసుకుంది. 2024లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ లో గీతం యూనివర్సిటీ నుంచి బీటెక్ పూర్తి చేసిన చూర్ణిక ప్రియా కొత్తపల్లి ప్రస్తుతం యు ఎస్ ఏ లోని యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ ఫ్లోరిడా లో కంప్యూటర్ సైన్స్ లో ఎమ్మెస్ చేస్తుంది. ప్రముఖ బిల్డర్ కొత్తపల్లి రాంబాబు వనజ దంపతుల రెండో సంతానమైన చూర్ణిక ప్రియా కొత్తపల్లి పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జన్మించింది. ఆర్కిటెక్చర్ గా , బిల్డర్ గా హైదరాబాద్ ఏఎస్ రావు నగర్ డివిజన్ భవాని నగర్ లో స్థిరపడిన కొత్తపల్లి రాంబాబు తన కూతురు చూర్ణిక ప్రియా కొత్తపల్లికి హైదరాబాదులోనే విద్యాభ్యాసాలను నేర్పించారు. చిన్నప్పటి నుంచి ఆటపాటల్లో, చదువులో ముందంజలో ఉండే చూర్ణిక భరతనాట్యంలో తనదైన ముద్ర వేసుకున్నారు. ఇప్పుడు మిస్ తెలుగు యూఎస్ఏ అందాల పోటీలో రెండో స్థానంలో నిలిచి తనలో ఉన్న ప్రతిభను చాటుకుంది. ఇక అందాల పోటీలో... రెండో స్థానంలో గెలుపొందిన చూర్ణిక ప్రియా కొత్తపల్లికి, ఆమె కుటుంబ సభ్యులకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి బంధుమిత్రులు పెద్ద ఎత్తున అభినందనలు తెలియజేస్తున్నారు. చూర్ణిక విజయం... సంతోషంగా ఉంది: కొత్తపల్లి రాంబాబు తన కూతురు చూర్ణిక ప్రియ కొత్తపల్లి మిస్ తెలుగు యూఎస్ఏ 2025 టైటిల్లో రెండవ స్థానం, పీపుల్స్ ఛాయిస్ లో అవార్డు గెలుచుకోవడం తమ కుటుంబ సభ్యులకు ఎంతో సంతోషంగా ఉందని చూర్ణిక తండ్రి కొత్తపల్లి రాంబాబు పేర్కొన్నారు. తన కూతురి విజయంలో కృషి, ప్రతిభ, ధైర్యం తో పాటు రెండు రాష్ట్రాల అభిమానుల మద్దతు ఎంతో ఉందని తెలిపారు. పీపుల్స్ ఛాయిస్ లో తన కూతురికి ఓటు తో మద్దతు తెలిపిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి.



**తెలంగాణ వీణ,మేడ్చల్:**
ప్రజలు, నిరుపేదలు ముఖ్యమంత్రి సహాయనిధిని సద్వియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. మూడుచింతలపల్లి మండలం ఆద్రాస్‌పల్లి గ్రామానికి చెందిన లక్ష్మీ వైద్య చికిత్సకు ఆర్థిక సాయం కోసం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంది. మంజూరి అయిన రూ.55,500ల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు భాస్కర్‌యాదవ్, సంజీవ్‌యాదవ్, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఓయూ ప్రొఫెసర్స్ క్వార్టర్స్ ని ఆదిధ్వని పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెడితే ఖబర్దార్..



**తెలంగాణ వీణ/ తార్నాక:**
ఉస్మానియా యూనివర్సిటీ లో ప్రొఫెసర్ ల నివాస సముదాయాలను ఆదిధ్వని ట్రస్ట్ పేరుతో ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేయాలని చూస్తే తరిమి కొడతామని బిఆరెస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోటపోతుల రమేష్ గౌడ్ హెచ్చరించారు. ప్రొఫెసర్ లకు కేటాయించిన పీ2, పీ3 నివాస గృహాలను ఆదిద్వని ప్రతినిధులు వారికిఅనుకూలంగా మరమ్మత్తులు చేసుకోవడంతో పాటు ఎకరాల స్థలాన్ని ఆక్రమించే ప్రమాదం ఉంది. ఈ క్వార్టర్స్ లో నివాసం ఉండే ప్రొఫెసర్ ల నుండి హెచ్ఆర్ఏ 40000 వేలు తీసుకుంటున్న యూనివర్సిటీ అధికారులు ఆదిధ్వని సంస్థ కు మాత్రం నెలకు కేవలం వెయ్యి రూపాయలకే 30 సంవత్సరాల పాటు లీజుకివ్వడంలో మతలబేంటో చెప్పాలని డిమాండ్ చేసారు. జస్టిస్ చిన్నప రెడ్డి కమిషన్ నిబంధనలకు విరుద్ధంగా ప్రయివేట్ వ్యక్తులకు కట్టబెట్టే నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలి లేదంటే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని యూనివర్సిటీ అధికారులను హెచ్చరించారు.

## శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటేనే ఆశయాలను చేరుకోగలం.

-యోగా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం.
-నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, కేఎల్ఆర్ ట్రస్ట్ అధినేత కిచ్చన్న.

**తెలంగాణ వీణ,మహేశ్వరం...**
శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటేనే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చునని నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే, కేఎల్ఆర్ ట్రస్టు అధినేత కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం నియోజకవర్గం పరిధిలోని తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాలలోని గాయత్రీ యోగ ఆశ్రమంలో రెండు రోజుల పాటు లీడ్ ఇండియా ట్రస్ట్



ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన యోగా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభ, నైపుణ్యాలను వెలికి తీసేందుకు లీడ్ ఇండియా టీం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. నిత్యజీవితంలో తల్లిదండ్రులను గౌరవిస్తూ, సమాజంలో వ్యక్తిగతంగా ఉన్నతంగా ఎలా బ్రతకాలో ఈ శిక్షణలో పలు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తితోనే ముందుకెళ్తే విశ్వనాయకత్వం వహించే మార్పు అతి దగ్గరలోనే ఉంటుందని ఆయన చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి వచ్చిన విద్యార్థులకు, చిన్నారులకు పలు అంశాలపై ఆయన సూచనలు సలహాలను తనదైన శైలిలో వివరించారు. ఈ కార్యక్రమంలో యోగా ఆశ్రమ నిర్వాహకులు, లీడ్ ఇండియా టీం, కేఎల్ఆర్ ట్రస్ట్ సభ్యులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు వడ్ల కుప్ప డి కొని వ్యక్తి మృతి



**తెలంగాణ వీణ /చేగుంట...**
తూప్రాన్ మండల్ కొనాయిపల్లి గ్రామానికి చెందిన ధర్పల్లి కుమార్ ( 54, )తన అత్తమామలను చూడడానికి తన బైకుపై అనంతసాగర్ గ్రామానికి వచ్చి అదే రోజు రాత్రి ఎనిమిది గంటల సమయంలో తన ఇంటికి తిరిగి వెళుతుండగా మార్గమధ్యలో ఉల్లి తిమ్మాయపల్లి,కమాను వద్దకు రాగానే తన బైకును అతివేగంగా,అజాగ్రత్తగా నడిపి రోడ్డుపై ఉన్న వడ్లకుప్ప ఎక్కించి కిందపడగ అతనికి ముక్కుపైన, కుడి ప్రక్క బొక్కలకు గాయాలు కాగా చికిత్స నిమిత్తము ఉస్మానియా ఆసుపత్రిలో తరలించగా,చికిత్స పొందుతుండగా నేడు మరణించినాడు, ఇట్టి విషయంలో అతని భార్య ధర్పల్లి స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించినట్లు చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు,

## జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో వీధి వ్యాపారుల ఆందోళన..



**తెలంగాణ వీణ/హైదరాబాద్...**
నిత్యం ట్రాఫిక్ పోలీసులు తమను వేధింపులకు గురిచేస్తూ చలాన్లు విధిస్తూ షాపులు తొలగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారురెక్క ఆడితే డొక్కా ఆడని విధివ్యాపారులు రోజు పని చేసుకుంటే 500,1000 రూపాయలు వచ్చే షాపులకు వేలకు వేలు ఫైన్లు వేస్తూ ఇబ్బందులు పెడుతున్నారని మండిపాటు గత ప్రభుత్వంలో మాకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ ప్రభుత్వం మమ్మల్ని ఇబ్బందులకు గురిచేస్తుందని నిరసన తెలిపారు

## ఫీజుల భారం లేని ప్రభుత్వ బడి పేరెంట్స్ టీచర్స్ మీటింగ్

-ప్రభుత్వ బడిలోనే ఉన్నతస్థాయి డబ్బా గ్రామంలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ విజయవంతం



**తెలంగాణ వీణ,జగిత్యాల...**
ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు. ఫీజుల మోత లేదని, అన్ని సౌకర్యాలు ఉచితంగా లభిస్తున్నాయని తెలిపారు. మధ్యాహ్న భోజనం, బుక్స్, యూనిఫామ్, రాగి జావా ఉచితంగా అందుతాయని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివినవారే ఉన్నత స్థాయికి చేరుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తనుగుల రమేష్, కమిటీ చైర్మన్ లక్ష్మి, ఉపాధ్యాయులు మండలోజు అశోక్, అల్లకట్టు సత్యనారాయణ, చిలుముల రాజేష్, బొల్లు శంకర్, వేముల నర్సయ్య, అల్లాడి హరిబాబు, ఆడెపు నరేష్, తల్లిదండ్రులు పద్మ, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన బిజెపి కార్యకర్తలు



**తెలంగాణ వీణ/చేగుంట...**

మెదక్ జిల్లా, చేగుంట మండలం, మెదక్ పార్లమెంటు సభ్యులు శ్రీ మాధవనేని రఘునందన్ రావు గారి ఆదేశానుసారం చేగుంట మండలం కర్నాల పల్లి గ్రామానికి చెందిన కట్ల ప్రశాంత్ కు మంజూరైన 60000.0 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును కర్నాల్ పల్లి బిజెపి కార్యకర్తల ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు చింతాకుల శంకర్, బక్కని మహేందర్ మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి నర్సింలు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ పొన్నాల భూపతి, సీనియర్ నాయకులు శ్రీశైలం, వినేష్ గౌడ్,నరేందర్ రెడ్డి, అజయ్, కట్లే స్వామి,తుమ్మ శివకుమార్,గ్యాదరి రాములు,సాయికుమార్, మల్లేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన కొలన్ హన్మంత్ రెడ్డి





**తెలంగాణ వీణ:బాచుపల్లి...**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ పరిధిలోని పలువురు పేదలకు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక స్థోమత లేని ప్రజలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డిని సంప్రదించగా స్పందించి ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) ని పలువురికి మంజూరు చేయించారు.అనంతరం



బోదాస్ గట్టయ్య 60,000 పోసాని సీత కళ్యాణి 60,000 నార్లకంటి కృష్ణ 60,000 శాంతి స్వరూప్ 60,000 ఇందుర్తి రఘుపతి రావు 60,000 కావడి భాగ్యలక్ష్మి 47,500 సయమ్మా 60,000 చెక్కులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమం ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న క్రాంతి కాలనీలో ఊపందుకున్న కాలనీ ఎన్నికల ప్రచారం...

**బాపురాజు ప్యానెల్ విస్తృతప్రచారం...**





**తెలంగాణ వీణ/నాచారం :**

జూన్ 01వ తేదీ ఆదివారం జరుగనున్న చిన్నక్రాంతి కాలనీ ఎన్నికలలో తలపడుతున్న అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. నామినేషన్లు ఖరారైన అభ్యర్థులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.బాపురాజు ప్యానెల్ తరుపున కాలనీ వాసులు ఎన్నికల ప్రచారం లో తాము చేయబోయే అభివృద్ధి కాలనీ వాసులకు వివరిస్తున్నారు.కాలనీలో ఉన్న ప్రధానమైన సమస్యలు తీర్చే దిశగా కృషి చేసి, నాయకులపై వత్తిడి తెచ్చి పనులు పూర్తి చేస్తామని బాపు రాజు ప్యానల్ సభ్యులు తెలిపారు.కాబట్టి కాలనీ అభివృద్ధికి కృషి చేసే వ్యక్తులను గెలిపించాలని కోరారు.

## రైతు ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వం లక్ష్యం





**గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ పేస్ 1 నుంచి సాగునీరు విడుదల చేసిన ఎమ్మెల్యే బండ్ల.కృష్ణమోహన్ రెడ్డి**

**తెలంగాణ వీణ,గద్వాల నియోజకవర్గం...**

ధరూర్ మండల పరిధిలోనీ గుడ్డెందొడ్డి గ్రామ సమీపంలో నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం పేస్-1 పంపూహౌస్ నుండి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పంప్ హౌస్ ను స్విచ్ ఆన్ చేసి సాగు నీటిని విడుదల చేశారు.అనంతరం గంగమ్మ పూజ చేసి నీటిని ప్రారంభించారు.రిజర్వాయర్ నీటిని విడుదల చేసి కాలువల ద్వారా చెరువులు, కుంటలకు నీరు నింపి రైతులకు వ్యవసాయానికి ఉపయోగించడానికి సాగునీటిని విడుదల చేశారు.ఎమ్మెల్యే బండ్ల.కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ.... ఈ సంవత్సరం ముందస్తుగా వర్షాలు రావడంతో కృష్ణా నదిలో నీళ్లు సామర్థ్యం పెరగడంతో గుడ్డెం దొడ్డి రిజర్వాయర్ ద్వారా నీటిని విడుదల చేయడం జరిగింది.ఈ సంవత్సరం రైతులకు రెండు పంటలకు నీళ్లను అందించడం జరుగుతుంది.



అధికారుల సహకారంతో రైతులు రెండు పంటలు కూడా పండించుకోవడం జరిగినది. రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరిగింది ఇప్పటివరకు 80% వరి ధాన్యములు ప్రభుత్వం కొనుగోలు చేసిన ఇంకా మిగిలిన వరి ధాన్యంలో 20% వరకు ప్రభుత్వమే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ర్యాలంపాడు రిజర్వాయర్లు నాలుగు టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్లు ప్రస్తుతం రెండు టీఎంసీల నీళ్లు నిలువ ఉండడం జరుగుతుంది. రెండు టీఎంసీ లు లో కొంత ఇబ్బందిగా ఉన్నది వాటిని వెంటనే ప్రభుత్వం దృష్టికి నీటిపారుదల శాఖ మంత్రివర్యులు దృష్టికి అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి త్వరలోనే రిజర్వాయర్ పనులను పూర్తి చేసి వచ్చే సంవత్సరానికి ర్యాలంపాడు రిజర్వాయర్లు నాలుగు టిఎంసిల నీళ్లు నిలువ ఉంచి రైతులకు రెండు పంటలకు చివరి ఆయకట్టు వరకు సాగునీటిని అందించడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.రైతులు సమన్వయంతో నీటిని వినియోగించుకోవాలి వృధా చేయకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీలు సుదర్శన్ రెడ్డి, రామకృష్ణ నాయుడు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు ఆలయం కమిటీ చైర్మన్ బోయ వెంకటరాములు, మాజీ సర్పంచ్ రఘువర్ధన్ రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, డి.ఆర్ విజయ్, విజయ్ రెడ్డి, మహబూబ్, నవీన్ రెడ్డి,డి.వై రామన్న, రాఘవేంద్ర రెడ్డి, హనుమంతు రెడ్డి, శ్రీరాములు, రంగస్వామి, గోవిందు, అంజి సాగర్ రవి సాగర్, నీటిపారుదల శాఖ జిల్లా అధికారులు , అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి చేసి అధిక లాభాలు

**తెలంగాణ వీణ,మేడ్చల్:**





పంట మార్పిడితో అనేక లాభాలు ఉన్నాయని ప్రొపెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేత్తలు డాక్టర్ అనురాధ, డాక్టర్ లక్ష్మీ ప్రసన్నలు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాలను ఆద్రాస్‌పల్లి, కేశ్వపూర్ గ్రామాల్లో సోమవారం నిర్వమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరం మేరకే రసాయననెరువులు ఉపయోగించాలని యూరియాను తక్కువుగా వాడి ఖర్చును తగ్గించుకోవాలన్నారు. పంట మార్పిడి కారణంగా రైతాంగానికి ఎన్నోలాభాలని భూసారంతో పాటు చీటపీడల బెడద తగ్గతుందన్నారు. సాగునీటిని ఆదా చేయాలని అధికారుల సలహాలు, సూచనల మేరకు సాగు పద్దతులను పాటించి అధిక దిగుబడులు, లాభాలను గడించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో లక్ష్మణ్‌గౌడ్, కే.రోహిత, రైతు సమితి అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మాధవి, లత, బీవోఏలు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు పరిష్కారం ఇవ్వడమే మా లక్ష్యం

**-జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకీ, ఐపీఎస్**

**తెలంగాణ వీణ,మహబూబ్నగర్...**

పోలీస్ సేవలు ప్రజలకు మరింత అందుబాటులో ఉండాలన్నదే మా కృషి జిల్లా ఎస్పీ జానకి ఐపీఎస్ అన్నారు. ప్రతి సోమవారం జిల్లాలో పోలీసు నిర్వహించే గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా, సోమవారం మహబూబ్ నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకీ, ఐపీఎస్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 6 మంది ప్రజలతో నేరుగా భేటీ అయ్యారు. వారు తీసుకువచ్చిన



సమస్యలు, ఫిర్యాదులు తన సమక్షంలో పరిశీలించి, సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలీస్ వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెరిగేలా చర్యలు తీసుకోవాలని, స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడిని మర్యాదగా ఆదరిస్తూ వారి వినతులను పూర్తిగా విన్న తర్వాత అవసరమైతే వెంటనే FIR నమోదు చేయాలని సూచించారు.రెవెన్యూకు సంబంధించిన భూ సమస్యల విషయంలో సంబంధిత తహసీల్దార్లతో సమన్వయం చేసుకొని వ్యవహరించాలన్నారు. ఎస్పీ ఆఫీస్‌కు, పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులు మధ్యవర్తుల అవసరం లేకుండా ప్రత్యక్షంగా తమ సమస్యలు వివరించాలని, పోలీస్ శాఖ ప్రజలతో నేరుగా వ్యవహరించేందుకు సిద్ధంగా ఉందని ఆమె పేర్కొన్నారు.

# బిజినెస్

# దిగొస్తున్న పసిడి..

### ఇవాళ్టి బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే?

**తెలంగాణవీణ, బిజినెస్**

పెళ్లిళ్ల సీజన్ నడుస్తోంది. అటువంటి పరిస్థితిలో మీరు బంగారం, వెండి కొనాలని ఆలోచిస్తుంటే, లేదా బంగారం, వెండిలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తున్నట్టయితే..ఇది మీకు సరైన సమయం అని చెప్పాలి. ఎందుకంటే ప్రస్తుతం పసిడి పరుగులకు చిన్న కళ్లెంపడినట్టుగా కనిపిస్తుంది. బంగారం, వెండి ధరలు ఏ రోజు కారోజు తగ్గినట్టే తగ్గి మళ్లీ అమాంతంగా పెరిగిపోతున్నాయి. కానీ, మే 26న గోల్డ్ రేట్ కాస్త దిగొచ్చింది. భారతదేశ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు కొనుగోలుదారులకు కాస్త ఊరటనిస్తున్నాయి. బంగారం ధరలు తగ్గాయిగత కొన్ని రోజులుగా బంగారం ధరలు పెరుగుతున్నాయి. స్వల్ప హెచ్చుతగ్గులు మినహా సామాన్యులకు అందనంత ఎత్తులోనే పుత్తడి ధరలు ఉంటున్నాయి. మే 26న భారతదేశ మార్కెట్లో 24 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.9,807లుగా ఉంది. అదే విధంగా 22 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.8,989లుగా



ఉంది. ఇకపోతే, 18 క్యారెట్ల బంగారం ధర 1 గ్రాము రూ.7,355లు పలుకుతోంది.

**దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఇలా ఉన్నాయి..**

-చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.90,040, 24 క్యారెట్ల ధర రూ.98,220 గా ఉంది.

-హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.

-ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.

-ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.

-చెన్నైలో 22 క్యారెట్ల ధర రూ.89,890, 24 క్యారెట్ల రేటు రూ.98,070 గా ఉంది.

-బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.

-విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.

-విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.89,890, 24 క్యారెట్ల ధర రూ.98,070 గా ఉంది.

-ఇకపోతే, భారతదేశ మార్కెట్లో నేటి వెండి ధర గ్రాము రూ.110.80లుగా కాగా, కిలో వెండి ధర రూ1,10,800గా పలుకుతోంది.

# లాభాల్లో స్టాక్ మార్కెట్లు..
## 82వేల ఎగువన ముగిసిన సెన్సెక్స్..!



**తెలంగాణవీణ, బిజినెస్**

దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు, కార్పొరేట్ కంపెనీల ఆర్థిక ఫలితాల నేపథ్యంలో ఉదయం మార్కెట్లు లాభాల్లోనే మొదలయ్యాయి. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,928.95 పాయింట్ల లాభంతో మొదలైంది. ఇంట్రాడేలో 81,867.23 పాయింట్ల కనిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్టంగా 82,492.24 పాయింట్ల దాకా పెరిగింది. చివరకు 455.38 పాయింట్ల లాభంతో 82,176.45 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 148 పాయింట్లు పెరిగి 25,001.15 వద్ద ముగిసింది. దాదాపు 2213 షేర్లు లాభపడగా.. మరో 1,700 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో బజాజ్ ఆటో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎంఅండ్‌ఎం, హిందాల్కో, ట్రెంట్, నెస్లే, హెచ్‌సీఎల్ టెక్, ఐటీసీ, టాటా మోటార్స్, హెచ్‌యూఎల్, లార్సెన్, టెక్ మహీంద్రా లాభపడ్డాయి. ఎక్స్‌టర్నల్, కొటక్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, సన్‌ఫార్మా, ఎన్‌టీపీసీ, టాటాస్టీల్, మారుతి సుజుకీ, గ్రాసిమ్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్ నష్టపోయాయి.

# డిపాజిట్లపై వడ్డీరేట్లు చౌక

**20 బేసిస్ పాయింట్లు తగ్గించిన పలు బ్యాంకులు**

**తెలంగాణవీణ, బిజినెస్ న్యూఢిల్లీ,**

డిపాజిట్లపై వడ్డీరేట్లను తగ్గిస్తున్నాయి ఒక్కో బ్యాంకులు. రిజర్వుబ్యాంక్ కీలక వడ్డీరేట్లను తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా రుణాలపై వడ్డీరేట్లను తగ్గించిన పలు బ్యాంక్‌లు..తాజాగా డిపాజిట్లపై కూడా కోత పెడుతున్నాయి. దీంట్లోభాగంగా ప్రైవేట్ బ్యాంకింగ్ దిగ్గజాలైన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్‌లు కూడా తమ డిపాజిట్లపై వడ్డీరేట్లను 20 బేసిస్ పాయింట్లు కోత పెట్టాయి. రూ.3 కోట్ల లోపు టర్మ్ డిపాజిట్లపై



వడ్డీరేటును 20 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది ఐసీఐసీఐ బ్యాంక్. ఈ నూతన రేట్లు సోమవారం నుంచి అమలులోకి వచ్చాయని పేర్కొంది.దీంతో బ్యాంక్ డిపాజిట్లపై వడ్డీరేటు 3 శాతం నుంచి 7.05 శాతం మధ్యలోకి దిగిరాగా, సీనియర్ సిటిజన్లకు 3.5 శాతం నుంచి 7.55 శాతం లోపు వడ్డీని ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. మరోబ్యాంక్ హెచ్‌డీఎఫ్‌సీ కూడా ఇంతే స్థాయిలో డిపాజిట్లపై వడ్డీరేట్లను తగ్గించింది. రూ.3 కోట్ల లోపు టర్మ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను కోత పెట్టింది. ఈ రేట్లు ఈ నెల 23 నుంచి అమలులోకి వచ్చాయని పేర్కొంది. దీంతో ఎఫ్‌డీలపై వడ్డీరేట 3 శాతం నుంచి 6.85 శాతానికి దిగిరాగా, సీనియర్ సిటిజన్లకు 3.5 శాతం నుంచి 7.35 శాతానికి దిగొచ్చాయి. గత నెలలో ఎఫ్‌డీలపై వడ్డీరేట్లను అర శాతం తగ్గించిన విషయం తెలిసిందే.

# టాప్ ప్లేస్‌కు పంజాబ్..
## ముంబైపై ఘన విజయం

**తెలంగాణవీణ, క్రీడలు :**

ఐపీఎల్ పాయింట్ల పట్టికలో టాప్-2 బెర్త్‌ను కన్ఫామ్ చేసుకునేందుకు జరిగిన పోరులో పంజాబ్ కింగ్స్ మెరిసింది. అటు బౌలింగ్‌లోనూ, ఇటు బ్యాటింగ్‌లోనూ మెరుగ్గా రాణించి ముంబైపై సాధికారిక విజయం సాధించింది. ఏకంగా 7 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఐపీఎల్ పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానానికి చేరుకుంది . జైపూర్‌లోని సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ జట్లు తలపడ్డాయి టాస్ గెలిచిన పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. స్లోగా ఉన్న పిచ్‌పై పరుగులు చేసేందుకు ముంబై బ్యాటర్లు ఇబ్బంది పడ్డారు. ఓపెనర్లు రోహిత్ శర్మ (24), రికెల్టన్ (21) తొలి వికెట్‌కు 45 పరుగులు జోడించారు. ఆ తర్వాత స్వల్ప వ్యవధిలోనే వికెట్లు పడిపోవడంతో ముంబై పరుగుల వేగం తగ్గింది. అయితే మరోసారి సూర్యకుమార్ యాదవ్ మరోసారి అర్ధశతకం సాధించాడు. ఈ సీజన్‌లో ఐదో హాఫ్




సెంచరీ చేశాడు. ముంబై భారీ స్కోరులో కీలక పాత్ర పోషించాడు.చివర్లో నమన్ ధీర్ (20) వేగంగా పరుగులు చేశాడు. దీంతో ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 184 పరుగులు చేసింది. పంజాబ్ బౌలర్లలో యన్‌సెన్, వైశాఖ్ విజయ్ కుమార్ రెండేసి వికెట్లు పడగొట్టారు. హర్‌ప్రీత్ బ్రార్ ఒక్క వికెట్ తీశాడు. చివరి ఓవర్ బౌలింగ్ చేసిన అర్ష్‌దీప్ కేవలం మూడు పరుగులు మాత్రమే ఇచ్చి రెండు వికెట్లు తీశాడు. 185 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పంజాబ్‌కు మంచి ఆరంభమే లభించింది. ప్రభ్‌సిమ్రన్ (13) త్వరగానే ఔటైనా మరో ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య (62), జాష్ ఇంగ్లీస్ (73) జట్టును గెలిపించే ఇన్నింగ్స్‌లు ఆడారు. ఇద్దరూ హాఫ్ సెంచరీలు చేశారు. రెండో వికెట్‌కు 109 పరుగులు జోడించి విజయాన్ని ఖరారు చేశారు. చివర్లో శ్రేయస్ అయ్యర్ (26 నాటౌట్) విజయానికి కావాల్సిన పరుగులు చేశాడు. ఈ విజయంతో పంజాబ్ టాప్-2 బెర్త్‌ను కన్ఫామ్ చేసుకుంది.

# అతడు తెలివైన బౌలర్..
## మాకు అద్భుతమైన ఆల్‌రౌండర్ దొరికినట్టే..!

**తెలంగాణవీణ, క్రీడలు :**

ఐపీఎల్ 18వ సీజన్‌లో స్థాయికి తగ్గట్టు ఆడలేకపోయిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఆఖరి లీగ్ మ్యాచ్‌లో రికార్డు స్కోర్‌తో అలరించింది. హెన్రిచ్ క్లాసెన్ వీరోచిత సెంచరీతో చెలరేగగా.. నిరుడు ఫైనల్లో తమను ఓడించిన కోల్‌కతా నైట్ రైడర్స్ పై ప్రతీకారం తీర్చుకుంది. ఈ మ్యాచ్‌లో సమిష్టిగా రాణించిన కమిన్స్ సేన డిఫెండింగ్ ఛాంపియన్‌కు ఘోర పరాభవాన్ని కట్టబెట్టింది. అయితే.. యువ స్పిన్నర్ హర్ష్ దూబే సంచలన బౌలింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. హ్యాట్రిక్ మిస్ అయిన ఈ కుర్రాడిపై హెడ్ కోచ్ డానియల్ వెటోరీ ప్రశంసల వర్షం కురిపించాడు.'ఫిరోజ్‌షా కోట్లా మైదానంలో హర్ష్ దూబే అద్భుతంగా బౌలింగ్



చేశాడు. ఆలస్యంగా జట్టులోకి వచ్చినప్పటికీ ఈ కుర్రాడు తన నైపుణ్యంతో ఆకట్టుకున్నాడు. అతడి ప్రదర్శన పట్ల టీమ్ మేనేజ్‌మెంట్ అంతా సంతోషంగా ఉంది. దూబే చాలా తెలివైన బౌలర్. పరిస్థితులను చక్కగా అర్థం చేసుకుంటాడు. అంతకు తగ్గట్టుగా తన బౌలింగ్‌ను మార్చుకుంటాడు. కానీ, మారోజుల్లో మేము అతడిలా చేయలేకపోయాం. గత మూడు మ్యాచుల్లో దూబే తన బౌలింగ్‌తో అందరి మెప్పు పొందాడు.వచ్చే ఐపీఎల్ సీజన్ కల్లా అతడు మరింత రాటుదేలుతాడు. భారత ఏ జట్టు, దేశవాళీ క్రికెట్.. రూపంలో ఈ లెగ్ స్పిన్నర్‌కు అపారమైన అవకాశాలున్నాయి. సో.. హర్ష్ బౌలర్‌గానే కాకుండా బ్యాటర్‌గానూ మెరుగవుతాడని ఆశిస్తున్నా. అదే జరిగితే ఆరెంజ్ ఆర్మీకి అద్భుతమైన ఆల్‌రౌండర్ దొరికినట్టే' అని కోల్‌కతాపై విజయం అనంతరం వెటోరీ వ్యాఖ్యానించాడు. కోల్‌కతాపైనే కాకుండా ఆర్సీబీతో మ్యాచ్‌లోనూ దూబే తెలివిగా విరాట్ కోహ్లీని బోల్తా కొట్టించాడు. అతడిని బ్యాక్‌వర్డ్ దిశగా ఆడేలా చేసి వికెట్ సాధించి.. హైదరాబాద్‌కు బిగ్ వికెట్ అందించాడు.

# స్పోర్ట్స్

# జూన్‌లో ఇంగ్లండ్ పర్యటన..
## జియో హాట్‌స్టార్‌కు డిజిటల్ హక్కులు..!



**తెలంగాణవీణ, క్రీడలు :**

ఐపీఎల్ మ్యాచ్‌లను ప్రసారం చేస్తున్న జియో సంస్థ మరోమారు అభిమానులకు క్రీడా వినోదం పంచనుంది. త్వరలో భారత్, ఇంగ్లండ్ ఐదు టెస్టు మ్యాచ్‌ల డిజిటల్ మీడియా హక్కుల ను జియో హాట్‌స్టార్ దక్కించుకుంది. సోనీ స్పోర్ట్స్ ఎంటర్‌టైన్‌మెంట్, కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ సంస్థలతో పోటీపడి .. డిజిటల్ రైట్స్ సొంతం చేసుకుందని సమాచారం. ఈ విషయాన్ని క్రిక్‌బజ్ సోమవారం వెల్లడించింది.జూన్‌లో మొదలయ్యే ఇంగ్లండ్ పర్యటన డిటిటల్ హక్కుల కోసం ఏప్రిల్ నెల నుంచే జియో హాట్‌స్టార్, సోనీ స్పోర్ట్స్, కల్వర్ మ్యాచ్ సంస్థల మధ్య మంతనాలు జరుగుతున్నాయి. అయితే.. భారత జట్టుకు కొత్త కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ ను ప్రకటించిన తర్వాత చర్చలు చివరి దశకు వచ్చాయి. ఎట్టకేలకు ఆదివారం జియో హాట్‌స్టార్ ఈ ప్రతిష్ఠాత్మక సిరీస్ డిజిటల్ రైట్స్‌ను సొంతం చేసుకుంది. అయితే.. సోనీ సంస్థ కూడా డిజిటల్ మ్యాచ్‌లను ప్రసారం చేసేందుకు ఇరువురి మధ్య అంగీకారం కుదిరింది. అంతేకాదు.. సోనీ టీవీ నెట్‌వర్క్‌లో కూడా భారత్, ఇంగ్లండ్ టెస్టు సిరీస్ మ్యాచ్‌లను ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. అయితే.. ఇరు జియో, సోనీల మధ్య ఈ ఒప్పందం వచ్చే ఏడాది వరకూ కొనసాగనుంది. 2026లో భారత్.. ఇంగ్లండ్ పర్యటనలో మూడు వన్డేలు, ఐదు టీ20లు ఆడనుంది. ఈ ఎనిమిది మ్యాచ్‌లను జియో హాట్‌స్టార్‌లో అభిమానులు ఆస్వాదించవచ్చని క్రిక్‌బజ్ తెలిపింది.

**జూన్ 20న తొలి టెస్టుతో**

శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని టీమిండియా జూన్‌లో ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఇరుజట్ల మధ్య జూన్ 20న టెస్టుతో సిరీస్ మొదలవ్వనుంది. జూలై 2న బర్మింగ్‌హామ్‌లో రెండో టెస్టు, అనంతరం జూలై 10న లార్డ్స్ వేదికగా మూడో టెస్టు, మాంచెస్టర్‌లో జూలై 23న నాలుగో మ్యాచ్.. ఓవల్‌లో జూలై 31న ఐదో టెస్టు జరుగనుంది.











# ప్రమోషన్ స్పీడ్ పెంచిన హరిహర వీరమల్లు టీం..

**తెలంగాణవీణ, సినిమా :**
పవన్ కళ్యాణ్ సినిమాల కోసం ఆయన ఫ్యాన్స్ కళ్లల్లో ఒత్తులు వేసుకొని మరీ ఎదురు చూస్తున్నారు. ఎట్టకేలకి జూన్ 12వ తేదీన 'హరి హర వీరమల్లు థియేటర్లలోకి వస్తుంది. ఈ మూవీని తెలుగుతో పాటు తమిళ, హిందీ, మలయాళ భాషలలో భారీ ఎత్తున విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రమోషన్ స్పీడ్ పెంచారు. ఇప్పటికే ఈ చిత్రంకి సంబంధించిన పలు పోస్టర్స్, వీడియోస్ విడుదల చేయగా వాటికి మంచి రెస్పాన్స్ వచ్చింది. చిత్రం నుండి రిలీజ్ అయిన 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో', పవర్ ఫుల్ 'అసుర హననం' సాంగ్స్ ఎంత ట్రెండ్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇక ఇప్పుడు హీరోయిన్ నిధి అగర్వాల్ సాంగ్ రిలీజ్‌కి టైం ఫిక్స్ చేశారు. మే 28న ఉదయం 10:20 గంటలకు 'తార తార' పాట రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. 'ది సిజ్లింగ్ సింగిల్.. హరిహర వీరమల్లు నుంచి ఈ ఏడాది అత్యంత హాటెస్ట్ ట్రాక్ వినడానికి రెడీగా ఉండండి అంటూ సోషల్ మీడియా ద్వారా చెప్పుకొచ్చారు. ఇక 'హరి హర వీరమల్లు' సినిమాలో పవన్ కళ్యాణ్ సరసన నిధి అగర్వాల్ కథానాయికగా నటించారు. బాలీవుడ్ నటుడు, యానిమల్ ఫేమ్, 'డాకు మహారాజ్' సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన బాబి డియోల్ సైతం ఇందులో కీలక పాత్రలో కనిపించి మెప్పించనున్నారు. ఔరంగజేబు పాత్రలో ఆయన కనిపించనున్నట్టు తెలుస్తుంది. ఇక హరిహర వీరమల్లు పవన్ కళ్యాణ్ తొలి పాన్ ఇండియా చిత్రం కాగా, అందులోనూ దొరలను దోచి పేదలకు న్యాయం చేసే రాబిన్ హుడ్ తరహా క్యారెక్టర్ చేస్తూ ఉండడంతో సినిమాపై ఓ రేంజ్‌లో అంచనాలు ఉన్నాయి. 'హరి హర వీరమల్లు' చిత్రానికి ఆస్కార్ పురస్కార గ్రహీత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ సౌత్, నార్త్‌లలో ప్లాన్ చేస్తున్నట్టుగా తెలుస్తుంది. ముంబైలో చేసే ఈవెంట్‌కి పవన్ కళ్యాణ్, సల్మాన్ ఖాన్ తప్పకుండా హాజరు అవుతారని తెలుస్తుంది.




# అప్పుడే ఓటీటీలోకి సూర్య రెట్రో..
## రెస్పాన్స్ ఎలా ఉంటుందో మరి..?

**తెలంగాణవీణ, సినిమా :**
కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రాజెక్ట్ రెట్రో . సూర్య 44 గా వస్తోన్న ఈ మూవీకి కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వం వహిస్తున్నాడు. పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించింది. మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో ఇంప్రెస్ చేయలేకపోయింది. రెట్రో ఇక డిజిటల్ ప్లాట్‌ఫాంలో తన లక్‌ను పరీక్షించుకునేందుకు రెడీ అయింది. ఈ మూవీ పాపులర్ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో మే 31 నుంచి స్ట్రీమింగ్ కానుంది. రెట్రో తెలుగు, తమిళంతోపాటు పలు ప్రధాన భారతీయ భాషల్లో సందడి చేయనుంది రెట్రో. థియాట్రికల్ రిలీజైన నెల వ్యవధిలో ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తున్న ఈ చిత్రం మరి ఎలాంటి స్పందన రాబట్టుకుందనేది చూడాలి. ఈ చిత్రంలో పాపులర్ మలయాళ నటుడు జోజు జార్జ్ కీలక పాత్రలో నటించాడు. ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించాడు. సూర్య హోం బ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్‌పై నిర్మించిన ఈ మూవీకి తిరు, 24, పేటా ఫేం సినిమాటోగ్రఫర్ డీవోపీగా వర్క్ చేశాడు.

# ఆ స్మెల్ నాకెంతో ఇష్టం


**తెలంగాణవీణ, సినిమా :**
ప్రస్తుతం ఇండియాలోని టాప్ హీరోయిన్లలో రష్మిక మందన్నా మొదటి వరుసలో ఉంటారు. ప్రస్తుతం రూపొందుతోన్న ప్రస్టేజియస్ సినిమాల్లో ఎక్కువ శాతం కథానాయిక రష్మికే. బాలీవుడ్‌లో సైతం ఈ అందాలభామ వైభవం ఓ రేంజ్‌లో వెలిగిపోతున్నది. ఎంత బిజీగా ఉన్నా సోషల్‌మీడియా ద్వారా అభిమానులకు చేరుగానే ఉంటూ ఉంటుంది రష్మిక. రీసెంట్‌గా సోషల్ మీడియాలో వర్షాలపై ఆసక్తికరంగా ఓ పోస్ట్ పెట్టింది తను. 'వర్షాకాలం వచ్చేసింది. నిజానికి నాకు వర్షాకాలం అంటే ఇష్టం ఉండదు. ఎందుకంటే వర్షాల వల్ల పనులు మందగిస్తాయి. వర్క్ స్పీడ్‌గా జరగదు. అయితే.. వర్షం వచ్చే ముందు వచ్చే మట్టి వాసన అంటే మాత్రం నాకెంతో ఇష్టం. ఆ స్మెల్ వస్తే.. గుండెల నిండా పీల్చేసుకుంటా.' అంటూ పోస్ట్ చేసింది రష్మిక.






# అంచనాలు పెంచేసిన అడివి శేష్ డెకాయిట్ గ్లింప్స్..
## మూవీ రిలీజ్ డేట్ కూడా చెప్పేశారుగా..!

**తెలంగాణవీణ, సినిమా :**
టాలీవుడ్ యంగ్ టాలెంటెడ్ హీరోస్‌లో అడివి శేష్ ఒకరు. ఇప్పటి వరకు ఆయన చేసిన చిత్రాలన్నీ కూడా వైవిధ్యంగా ఉంటాయి. అయితే ఈ హీరో నుండి సినిమా వచ్చి చాలా కాలమవుతుంది. ప్రస్తుతం మనోడు రెండు సినిమాలతో బిజీగా ఉన్నాడు. అందులో ఒకటి గూఢచారి సినిమాకు సీక్వెల్ గా జీ2(G2) కాగా, మరొకటి డెకాయిట్ . ఈ రెండు సినిమాలు ఇప్పుడు షూటింగ్ దశలోనే ఉన్నాయి. ఈ రెండు సినిమాల్లో ముందుగా జీ2 ముందు మొదలు కాగా, ఆ చిత్రమే ఫస్ట్ రిలీజవుతుందని అందరూ అనుకున్నారు. కాని జీ2 కన్నా ముందు డెకాయిట్ రిలీజ్ అవుతుంది. ఈ మూవీని డిసెంబర్ 25న విడుదల చేయనున్నట్టు గ్లింప్స్ ద్వారా తెలియజేశారు.మోస్ట్ అవెయిటెడ్ యాక్షన్ డ్రామాగా 'డెకాయిట్' రూపొందుతుండగా, దీనికి ఒక ప్రేమ కథ అనేది ట్యాగ్‌లైన్. షానిల్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తుంది. అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్ని అందిస్తున్నారు. తాజాగా మూవీ నుండి గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఇందులో అడివి శేష్ తన నటనతో మరోసారి ఆకట్టుకున్నాడు. గ్లింప్స్ అయితే మూవీపై భారీ అంచనాలు పెంచేసింది. క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం కోసం సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. శేష్ నటించిన క్షణం , గూఢచారి సినిమాలకు సినిమాటోగ్రాఫర్ గా వర్క్ చేసిన షానియల్ డియో డైరెక్టర్ గా ఈ డెకాయిట్ చిత్రం తెరకెక్కుతుండడం విశేషం.. సుప్రియ యార్లగడ్డ , సునీల్ నారంగ్ సంయుక్తంగా ఈ చిత్నాన్ని నిర్మిస్తున్నారు. మూవీ మాత్రం పెద్ద హిట్ అవుతుందనే నమ్మకంతో మేకర్స్ ఉన్నారు. ఆ మధ్య శృతి హాసన్ ఇందులో నటిస్తుందని పోస్టర్ ద్వారా తెలిపారు. కాని తర్వాత ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకుందని తెలిసింది. డేట్స్ ఇష్యూతో పాటు అడివి శేష్ కూడా కారణం అని తెలుస్తోంది. అడవి శేష్, శృతి హాసన్‌ను కలిసి స్క్రీన్‌పై చూడొచ్చని అంచనాలు పెంచుకున్న ప్రేక్షకులకు నిరాశే మిగిలింది.



# ఎంటర్‌టైన్‌మెంట్ పక్కా అంటున్న నెట్‌ఫ్లిక్స్..

**తెలంగాణవీణ, సినిమా :**
ప్రేక్షకులకు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో వినోదాన్నిఅందించేందుకు రెడీ అవుతోంది పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్. ఒకే వారంలో ముగ్గురు స్టార్ హీరోల సినిమాలను విడుదల చేస్తూ ఓటీటీ లవర్స్‌కు పసందైన వినోదాన్నిఅందించనుంది. నెట్‌ఫ్లిక్స్ ఈ వారం ముగ్గురు స్టార్ హీరోల సినిమాలను రిలీజ్ చేస్తుంది. వీటిలో ఒకటి సల్మాన్ ఖాన్, రష్మిక మందన్నా కాంబోలో వచ్చిన చిత్రం సికందర్. ఏఆర్ మురుగదాస్ డైరెక్ట్ చేసిన ఈ మూవీ నెట్‌ఫ్లిక్స్‌లో మే 31 నుంచి స్ట్రీమింగ్ కానుంది.అదేవిధంగా నాని హీరోగా నటించిన ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ హిట్ 3. శైలేష్ కొలను డైరెక్ట్ చేసిన ఈ మూవీ మే 29న తెలుగుతోపాటు పలు భాషల్లో విడుదల కానుంది. ఇక కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, పూజా హెగ్డే నటించిన రెట్రో కూడా నెట్‌ఫ్లిక్స్‌లో సందడి చేయనుంది. ఈ మూవీ మే 31 నుంచి స్ట్రీమింగ్ కానుంది. రెట్రో తెలుగు, తమిళంలో పలు ప్రధాన భారతీయ భాషల్లో సందడి చేయనుంది. ఇక ఈ సినిమాను థియేటర్లలో చూడనివారు ఇంట్లోనే కూర్చొని చూడొచ్చన్నమాట. ఇంకేంటి వారంలోనే మూవీ లవర్స్‌కు పవర్ ప్యాక్డ్ ఎంటర్‌టైన్ మెంట్ ఉండబోతుందన్నమాట.

Published and printed by ulloju Srinivas on behlf of Veena publications printed at telangana Veena plot no.204 Maitri apartments.opp BSNL office ECIL kapra,med responsible for selection of news under the prb act, phone number 040 35668720 rni reg no.teltel/2280 reproduction in whole or in part without written